క్లుప్తంగా

కోడిగుడ్డుతో హోలీ ఆడొద్దు



పాలకుర్తి: మండలంలోని చెన్నూర్‌లో హోలీ పండుగను వినూత్నంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బాలబోయిన నరేష్ కోడి గుడ్డు కొట్టుకునే సంప్రదాయాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో తన స్నేహితులకు ఉడికించిన కోడి గుడ్డును తినిపించాడు. కోడి గుడ్డు ఆరోగ్యానికి మేలుచేస్తుందని, హోలీ పండుగ సందర్భంగా వాటిని నేలపాలు చేయకూడదని అన్నారు. గుడ్డు కొట్టాలనుకునేవారు మిత్రులకు ఉడికించిన గుడ్డు తినిపించాలని కోరారు.

బాల్యమిత్రుల చేయూత



దేవరుప్పుల: మండలంలోని కోలుకొండకు చెందిన మాచర్ల ప్రవీణ్ అనారోగ్యంతో మృతి చెందగా బాల్యమిత్రులు ఆయన కూతుర్ల పేరిట రూ.51 వేల డిపాజిటు చేసి బాండ్ పత్రాన్ని అందించి చేయూతనిచ్చారు. మృతుడు ప్రవీణ్ ఆటో నడుపుకుంటూ హఠాన్మరణంతో ఇద్దరి కూతుర్ల దీనస్థితి చూసిన పదో, ఇంటర్ క్లాస్‌మేట్స్‌తోపాటు మూన్ యూత్ సభ్యులు కలిసి రూ.51 వేల విరాళాలను సమకూర్చి బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు. నిరుపేద కుటుంబానికి బాల్యమిత్రుల తోడ్పాటును గ్రామస్తులు అభినందించారు.

పరామర్శ



పాలకుర్తి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి తండ్రి గిరగాని పిచ్చయ్య(70) మల్లంపల్లి గ్రామంలో సోమవారం మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే యశస్విని, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి గ్రామానికి చేరుకొని కుమారస్వామిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు రాపాక సత్యనారాయణ, చక్రాల రఘు, పులి గణేష్. ఆదినారాయణ, గంగు కృష్ణమూర్తి, ఎర్రబెల్లి రాఘవరావు, సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు ఉన్నారు.

కాపర్‌వైర్ చోరీ



జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట గ్రామ శివారు వ్యవసాయ బోరు బావులకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను దుండగులు చోరీకి పాల్పడినట్లు బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన రైతు మంద మల్లేష్ చేనుకు నీరు పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయి ఉండి అందులోని కాపర్ వైరు చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలుపడంతో ఏఈ విశ్వసాయితి, లైన్‌మన్ కుమారస్వామి ఘటన స్థలాన్ని సందర్శించి చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. వీరితో పాటు స్థానిక ఎస్సై రవియాదవ్‌కూడా ఘటన స్థలాన్ని సందర్శించారు. కాగా, ఈ విషయంపై విద్యుత్ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అయ్యప్పకు క్షీరాభిషేకం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం గోక్షీరాభిషేకం నిర్వహించారు. అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు సాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో అర్చకులు అయ్యప్పకు నిత్య పూజలతో పాటు పంచామృతాలు, గోవు పాలతో అభిషేకం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు యల్లంబట్ల క్రాంతికుమార్ శర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ, టంటం హరిస్వామి, ఆలయ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైన్ షాపులో ఘర్షణ

పెద్దవంగర: ఇద్దరి వ్యక్తుల మధ్య టిప్పు విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఉన్న మహేశ్వర వైన్‌షాపులో మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్, తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన శ్రీనివాస్ ఇద్దరు అందులో పని చేస్తున్నారు. టిప్పు తీసుకునే విషయంలో ఘర్షణ పడ్డారు. బీరుబాటిళ్లతో ఒకరికొకరు దాడి చేసుకోగా వేముల శ్రీనివాస్ తలకు గాయాలయ్యాయి. గాయపడిన శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి స్థానికులు తరలించారు.



పాలకుర్తిలో చిన్నారులు



జనగామ రూరల్: హిందూవాహిని ఆధ్వర్యంలో..



చిల్పూరుగుట్ట వద్ద చిన్నారులు...



జనగామ రూరల్: పట్టణంలో రంగులు పూసుకుంటున్న చిన్నారులు



జనగామ రూరల్: హోలీ వేడుకల్లో బాలికలు

ఉత్సాహంగా హోలీ వేడుకలు

హోలీ పండుగను జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా సంబరాల్లో తేలియాడారు. ఉదయం నుంచి చిన్నారులు, యువత, మహిళలు రంగులు పూసుకుంటూ ఆటాపాటలతో ఆనందం పొందారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



జనగామ రూరల్: బతుకమ్మకుంటలో హోలీ వేడుకల్లో పాల్గొన్న పట్టణ వాసులు



నర్మెట: బాలికకు రంగు పూస్తున్న చిన్నారి



దేవరుప్పుల: జీపీ వద్ద..



జనగామ రూరల్: వనిత గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో..



జనగామలో..



జనగామ రూరల్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



నర్మెట: రంగులు పూసుకున్న యువత కేరింతలు



నర్మెట: హోలీ సంబురాల్లో చిన్నారులు



దేవరుప్పులలో..



కొడకండ్ల: చెరువుముందు తండాలో..



బచ్చన్నపేటలో..



రఘునాథపల్లి: హోలీ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: హోలీ వేడుకల్లో మాజీ సర్పంచ్, యువకులు



పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజు, పోలీసు సిబ్బంది



జఫర్‌గఢ్‌లో..



చిల్పూరు మండలం మల్కాపూర్‌లో..

తిరుమలనాథ స్వామికి పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి పూజలు చేపట్టారు. స్వామివారికి ఉదయం మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామార్చన, బాలభోగం, మధ్యాహ్నం లక్ష్మీ అమ్మవారి జయంతి పూజలు, సాయంత్రం స్వామివారి అశ్వవాహన తిరువీధిసేవా, పారుపేట, దోపుపండుగ, బండ్లు తిరుగుట, రాత్రి నిత్యహోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కలకోట రంగాచార్యులు, రామానుజచార్యులు, శేషాచార్యులు, రంగాచార్యులు, శ్రీనివాసచార్యులు, నరేషాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

‘మాదాసుకు ఎంపీ టికెట్ కేటాయించాలి’

స్టేషన్‌ఘన్‌పూర్: సేవాభావం కలిగిన మాదాసు వెంకటేష్‌కు కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగపురం సమ్మయ్య కోరారు. డివిజన్‌కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాజకీయంగా ఏ పదవి లేకున్నా నియోజకవర్గంలో ఎవ్వరికి ఆపద వచ్చినా పార్టీలకు అతీతంగా ఆర్థికసాయం చేస్తూ మానవత్వం చాటుతున్న వ్యక్తి మాదాసు అన్నారు. గతంలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన మాదాసు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. మాదాసుకు నియోజవకర్గంలో అన్ని వర్గాల ప్రజల్లో గుర్తింపు ఉందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్నారని, అయితే ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపట్టే సేవాభావం కల్గిన మాదాసుకు అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు



బచ్చన్నపేట: దేవతా మూర్తులు



చిల్పూరు: ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యాన రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ ఇజ్జగిరి రాములు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రేపు (బుధవారం) పుట్టకు ధ్వని పోయుట, గ్రామ దేవతలకు పూజలు, జోగు తిరుగుట, పుట్ట బంగారం తెవడం, 28వ తేదీన రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 29న శాలివాహన కులస్తులు ఆలయం వద్ద జంతు బలులను ఇచ్చి తమ ఇంటి వద్ద విందులు చేసుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం (నేడు) నిర్వహించే బోనాలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. గ్రామానికి చెందిన మాచర్ల సతీష్‌కుమార్-చందన రూ. 25,116, ఇదే గ్రామానికి చెందిన నారగోని గాయత్రి-రవిచంద్ర దంపతులు రూ. 25,116లు నగదు విరాళంగా అందించగా ఆలయం ముందు బాగంలో పుట్ట, ఎల్లమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. నేడు దాతలతో వాటి ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు జరుగుతందని చైర్మన్ మోడెం విజయభాస్కర్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడు కుర్ర భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్లు నారగోని పరమేష్, నంగునూరి రాజు, ప్రధాన కార్యదర్శి నారగోని రాములు, కార్యదర్శి మాచర్ల స్వామి, కోశాధికారి పొన్నం కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి



నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని గ్రామాల్లో చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని, గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపాలని రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి కొత్తపల్లి బాల్‌నర్సయ్య కోరారు. ఈ మేరకు సోమవారం మండలంలోని మొండికుంట స్టేజీ వద్ద రైతులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ఏడాది వేల ఎకరాల వరి పంట వడగళ్ల వర్షాలకు దెబ్బతింటే ఇప్పటి వరకు పరిహారాన్ని అందించలేదన్నారు. వెంటనే రైతుల సమస్యలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు పంట రుణ మాఫీ కూడా చేయలేదన్నారు. రామగళ్ల అశోక్, బుర్రి సుధాకర్, శ్రీనివాస్, రాజు, మనోహర్, అంజనేయులు, వెంకటేశ్వర్లు, భానుచందర్, నాగరాజు, బాబు, రైతులు పాల్గొన్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు



వివేకానంద చౌరస్తా వద్ద రోడ్డుపై నిలిచిన మురుగునీరు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు జంటపట్టణంగా ఉన్న శివునిపల్లి వివేకానంద చౌరస్తా, రైల్వేగేటు ప్రాంతం దుర్గంధ భరితంగా మారడంతో ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, చికెన్‌సెంటర్లు, ఫిష్ మార్కెట్, కిరాణాషాపులు, పండ్ల దుకాణాలు ఉండటంతో అనునిత్యం రద్దీగా ఉంటుంది. ఘన్‌పూర్ నుంచి రైల్వేస్టేషన్, పాలకుర్తి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన మార్గంగా ఉంది. అయితే ఈ ప్రాంతంలో సైడ్‌డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, కొందరు పెద్ద భవనాలు నిర్మించుకొని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయకపోవడంతో మురుగునీరు రోడ్డుపై నిలుస్తోంది. దాంతో మార్కెట్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా చికెన్‌సెంటర్లు, కూరగాయలు, చేపల వ్యాపారులు వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పక్కనే ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి సమీపాన వేస్తుండగా పరిసరాలు కంపుకొడుతున్నాయి. వ్యర్థాలపై కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తుండగా ఆ ప్రాంతంలో నివాసం ఉండేవారు దుర్వాసన భరించలేకపోతున్నారు. వివిధ పనులపై కూరగాయల మార్కెట్, కిరాణషాపులకు వచ్చేవారు ముక్కు మూసుకుని పోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా స్పందన లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను సరిచేసి రోడ్లపైకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని, వ్యాపారులు వ్యర్థాలను దూరంగా వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

‘బీఆర్‌ఎస్ పాలనతోనే సాగునీటి కష్టాలు’



కాల్వను పరిశీలిస్తున్న ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ అవినీతి పాలనతోనే రైతాంగానికి సాగు నీటి కష్టాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాధాపురం పరిధి నుంచి చెన్నూరు రిజర్వాయర్‌కు అనుసంధానమైన దేవాదుల కాల్వను ఆమె పరిశీలించి మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వహణ లోపం వల్ల కాల్వల్లో మటి, చెత్త పేరుకపోయి సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. నాలుగు రోజుల్లో పంట పొలాలకు సాగు నీరందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుదామంటూ సైకిల్ యాత్ర



సైకిల్‌యాత్రను ప్రారంభిస్తున్న మల్లేశం

లింగాలఘణపురం: హోలీ పండుగ సందర్భంగా ప్రకృతిని కాపాడుదాం.. రాబోయే తరాలకు మేలు చేద్దాం అనే నినాదంతో మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవ కార్యకర్త చెన్నూరి మల్లేశం సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు. ప్రకృతి కల్పించిన రంగులను వాడుదాం.. రసాయన రంగులు హానికరమంటూ మండలంలోని బండ్లగూడెం, గుమ్మడవెల్లి, జీడికల్, సిరిపురం, మాణిక్యాపురం, కళ్లెం గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు స్వాగతం పలికారు. వాతావరణ సమతుల్యతను పాటించేందుకు చెట్లను పెంచాలని, చెట్లు తమను రక్షిస్తాయని వివరిస్తూ సైకిల్‌యాత్రను కొనసాగించారు.

బన్న అయిలయ్యకు సన్మానం



విద్యారణ్యపురి: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్యను హనుమకొండలోని విజయపాల్ కాలనీలో దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు సోమవారం సన్మానించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో అయిలయ్య దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి నున్న నరసమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కదుదల సోమన్న, కార్యదర్శులు స్వరూప, మల్లికార్జున్, చారి, దామోదర్, నాట్య తదితరులు పాల్గొన్నారు.